LV Prasad Eye Institute

**పత్రికా ప్రకటన**

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 10 అగ్రస్థాయి ప్రపంచ నేత్ర పరిశోధనా సంస్థలలో స్థానం పొందింది

*ఒక భారతీయ నేత్ర సంస్థకు ప్రప్రథమం*

*భారతీయ నేత్ర మరియు వైద్య పరిశోధనలో ఒక ముఖ్యమైన మైలురాయి*

- 2023 ఎస్ సి ఇమాగో సంస్థల ర్యాంకింగులు ఆప్థల్మాలజీ (ఆరోగ్య) వర్గంలో ఎల్విపిఈఐని ప్రపంచంలో ఎనిమిదవదిగా శ్రేణీకరించింది.
- అగ్రస్థాయి పది స్థానాలలో ఉన్న ఏకైక భారతీయ సంస్థ ఎల్విపిఇఐ.
- ఎస్ సి ఇమాగో ర్యాంకింగ్స్ ఏజెన్సీ ప్రపంచవ్యాప్త సంస్థలను పరిశోధనా ఉత్పాదన (పరిశోధనా ప్రచురణలు, సాంకేతిక ఆవిష్కరణ మరియు సామాజిక ప్రభావంతో సహా) ఆధారితంగా శ్రేణీకరిస్తుంది.

**హైదరాబాద్, మార్చి 31, 2023:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) తన పరిశోధనా ఉత్పాదనకై ఎస్ సి ఇమాగో ర్యాంకింగ్ ఏజన్సీచే అగ్రస్థాయి 10 ప్రపంచ నేత్ర ఆరోగ్య సంస్థలలో శ్రేణీకరించబడింది. 2023 ఎస్ సి ఇమాగో సంస్థల ర్యాంకింగ్స్ ఆప్థల్మాలజీ (ఆరోగ్య) వర్గంలో ఎల్విపిఇఐని ప్రపంచంలో ఎనిమిదవదిగా (ఆసియాలో రెండవదిగా) శ్రేణీకరించడంవలన అది అగ్రస్థాయి పది ప్రపంచ నేత్ర పరిశోధనా సంస్థల జాబితాలో చేర్చబడిన ఏకైక భారతీయ నేత్ర ఆరోగ్య సంస్థ అయింది.

స్పెయిన్ కు చెందిన ఒక ప్రపంచ ర్యాంకింగ్ సంస్థ, ఎస్ సి ఇమాగో ర్యాంకింగ్ ఏజెన్సీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలను వారి పరిశోధనా ఉత్పాదన ఆధారంగా మూల్యాంకనం చేస్తుంది. పరిశోధన ప్రచురణల, ఆవిష్కరణల (పేటెంట్లు మరియు పేటెంట్ సైటేషన్లు) మరియు పరిశోధనా ఉత్పాదన సామాజిక ప్రభావ (ప్రచురించిన పరిశోధనగురించి సామాజిక మాధ్యమంలో సంభాషణలు) నాణ్యత మరియు పరిమాణాన్ని మిళితం చేసి, ప్రమాణీకరించే ఒక 'మిశ్రమ సూచిక' నిర్మించడంద్వారా ర్యాంకింగ్ లెక్కించబడుతుంది. వివిధ రకాల పరిశోధన మరియు వెబ్ అనలిటిక్స్ డేటాసెట్‌లనుండి డేటాను చూడటం ద్వారా ఈ మిశ్రమ విలువలు లెక్కించబడతాయి. గత సంవత్సరం ఎస్ సి ఇమాగో మొట్టమొదటిసారి సంస్థలను స్పెషాలిటీతో శ్రేణీకరించింది. ఆ జాబితాలో అగ్రస్థాయి పది సంస్థలలోకూడా ఎల్విపిఇఐ చేర్చబడింది. 2023 ర్యాంకింగులను రూపొందించడానికి వారు ఐదు సంవత్సరాల డేటాను పరిశీలించారు.

"ప్రారంభంనుంచీ పరిశోధన మరియు ఆవిష్కరణ ఎల్విపిఇఐలో అంతర్భాగంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్త విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధనా సంస్థల అత్యంత సమగ్ర శ్రేణీకరణలలో ఎస్ సి ఇమాగో సంస్థల ర్యాంకింగులు ఉన్నాయి. అగ్రస్థాయి 10 ప్రపంచ నేత్ర పరిశోధనా సంస్థలలో ఒకటిగా శ్రేణీకరించబడటం చాలా ప్రోత్సాహకరంగా

ఉన్నది. ఈ జాబితాలో స్థానం పొందిన మొట్టమొదటి భారతీయ నేత్ర సంరక్షణా సంస్థ అవడం గర్వించదగ్గ విషయం మరియు భారతీయ నేత్ర మరియు వైద్య పరిశోధనకు ఒక ముఖ్యమైన మైలురాయి," అన్నారు **డా గుళ్ళపల్లి ఎస్ రావు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపనాధ్యక్షులు.**

"200 సంవత్సరాలకుపైగా చరిత్ర ఉన్న సంస్థలు మరియు విశ్వవిద్యాలయాలతో గౌరవాన్ని ఎల్విపిఇఐ పంచుకోవడం మరియు ప్రపంచంలో అగ్రస్థాయి 10 సంస్థలలో చేరగలిగిన అతి పిన్న, స్వతంత్ర నేత్ర సంస్థ అవడం మరొక ప్రత్యేక విజయం" అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు.**

ఆప్థల్మాలజీ (ఆరోగ్య) వర్గంలో 10 ఉత్తమ నేత్ర పరిశోధనా సంస్థలు:

1) మూర్ ఫీల్డ్స్ ఐ హాస్పిటల్స్ ఎన్ హెచ్ ఎస్ ట్రస్ట్, లండన్, యూకే
2) జాన్స్ హాప్కిన్స్ మెడిసిన్, బాల్టిమోర్, యూఎస్ఎ
3) సింగపూర్ నేషనల్ ఐ సెంటర్, సింగపూర్
4) యూనివర్సిటీ ఆఫ్ మయామి హెల్త్ సిస్టమ్, ఫ్లోరిడా, యూఎస్ఎ
5) సింగపూర్ ఐ రిసర్చ్ ఇన్స్టిట్యూట్, సింగపూర్
6) యూసిఎల్ఎ హెల్త్ సిస్టమ్, కాలిఫోర్నియా, యూఎస్ఎ
7) నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్, మేరీలాండ్, యూఎస్ఎ
8) **ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, ఇండియా**
9) యూ ఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హెల్త్ & హ్యూమన్ సర్వీసెస్, వాషింగ్టన్ డిసి, యూఎస్ఎ
10) ఇన్స్టిట్యూట్ నేషనాల్ దె ల సాన్టె ఎ దె ల రిషర్షె మెడికాల్, పారిస్, ఫ్రాన్స్

పూర్తి జాబితా చూడటానికి ఇక్కడ క్లిక్ చెయ్యండి:
https://www.scimagoir.com/rankings.php?area=2731&ranking=Overall&sector=Health

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అందులో 50% సంరక్షణను, క్లిష్టతతో సంబంధంలేకుండా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నది. ఎల్విపిఇఐలోని ఒక అత్యుత్తమ కేంద్రం, **ప్రొఫెసర్ బ్రియన్ హోల్డెన్ ఐ రిసర్చ్ సెంటర్** ప్రాథమిక విజ్ఞానంనుంచి వైద్య, అనువర్తన, ప్రజా ఆరోగ్యం మరియు దృష్టి పునరావాస పరిశోధనవరకూ కంటి సంబంధిత పరిశోధన అన్ని అంశాలపై దృష్టి సారిస్తున్నది. అనేక అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థలతో ఎల్విపిఇఐ క్రియాశీలక భాగస్వామ్యంలో పనిచేస్తుందికూడా. ఎల్విపిఇఐ వైద్యులు మరియు శాస్త్రవేత్తలు అత్యాధునిక నేత్ర పరిశోధన దిశలో పనిచేస్తున్నారు. కంటివ్యాధుల జన్యుపర మరియు పరమాణు ప్రాతిపదికను పరిశోధించడంనుంచి దృష్టి హాని కలిగించే సమస్యలను నిర్వహించగల సృజనాత్మక పద్ధతులను చేరుకోవడంవరకూ వారి పని విస్తరించి ఉంటుంది. నూతన ఔషధాలు మరియు పరికరాల భద్రత మరియు సామర్థ్యాలను మూల్యాంకనం చేసే అనేక వైద్య విచారణలలోకూడా వారు పాల్గొంటున్నారు. ఇప్పటివరకూ, సంస్థచే 5000కు పైగా ప్రచురణలు ప్రచురించబడ్డాయి. ప్రపంచంలోని నేత్ర పరిశోధకులలోని ఉత్తమశ్రేణి 2% పరిశోధకులలో ఎల్విపిఇఐకు చెందిన అనేక పరిశోధకులను సాన్ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనం గత రెండు సంవత్సరాలుగా వరుసగా శ్రేణీకరించింది. ఎల్విపిఇఐలో పరిశోధనకు పోటీ గ్రాంటులు మరియు దాతృత్వ విరాళాలద్వారా నిధులు సమకూరుతున్నాయి.